క్లుప్తంగా

పూర్తి కావచ్చిన ఈ క్రాప్ నమోదు



పెదబోగిలిలో ఈ క్రాప్ నమోదుపై మాట్లాడుతున్న ఏఓ

సీతానగరం: మండలంలో ఈ క్రాప్ బుకింగ్ దాదాపు పూర్తి కావచ్చిందని ఏఓ ఎస్.అవినాష్ అన్నారు. కాశీపేట, పెదబోగిలి, అప్పయ్యపేట, చినబోగిలి, అంటిపేట గ్రామాల్లో వ్యవసాయ సహాయకులు చేస్తున్న ఈ క్రాప్ బుకింగ్, వరి పంటకు సోకిన తెగుళ్లను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన పెదబోగిలిలో మాట్లాడుతూ మండలంలో 15,500 ఎకరాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేయాల్సి ఉండగా ఇప్పటికే 11,500 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు పూర్తయిందని తెలిపారు. ఈ క్రాప్ నమోదు తరువాత వీఆర్ఓల ద్వారా ఈకేవైసీ లేదా బయోమెట్రిక్ చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకుడు సుధీర్ తదితరులు ఉన్నారు.

డాక్టర్ శేషగిరి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



డాక్టర్ శేషగిరిరావు పార్థివ దేహానికి నివాళులులర్పిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం పట్టణానికి చెందిన వైద్యులు పి.శేషగిరిరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగారావు శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, నాయకులు ఎస్.సదానందం, ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల



మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శత్రుచర్ల పరీక్షిత్‌రాజు

గుమ్మలక్ష్మీపురం: ప్రతీ కార్యకర్తకు కష్టకాలంలో అండగా ఉంటామని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు భరోసా ఇచ్చారు. ఈ మేరకు మండలంలోని పి.ఆమిటి గ్రామ పంచాయతీ ఎగువమండ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సచివాలయం కన్వీనర్ మ ల్లేష్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవలే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పరీక్షిత్‌రాజు శనివారం మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. మల్లేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటామ ని భరోసా ఇచ్చారు. అలాగే రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఎంపీపీ కుంబురుక దీనమయ్య, సర్పంచ్ తాడంగి దమయంతి, నిమ్మక హైమావతి, బిడ్డిక సూర్యం, కె.వాసుదేవరా వు, వైస్ సర్పంచ్ తాడంగి ధనుంజయరావు, పార్టీ ఎస్టీ సెల్ మండల కన్వీనర్ తోయక గోపాల్ తదితరులున్నారు. అనంతరం ఆయన గ్రామస్తుల వినతి మేరకు పి.ఆమిటి రోడ్డు నుంచి ఎగువ మండ గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో ప్రవహిస్తున్న గెడ్డను పరిశీలించారు. గెడ్డ వద్ద కల్వర్టు నిర్మించేలా ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలి



హోటల్‌లో తనిఖీ చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామయ్య

పాలకొండ: వసతి గృహాలు, హోటళ్లలో నాణ్యమైన ఆహారం అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామయ్య అన్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ వసతి గృహాలు, హోటళ్లలో శనివారం తనిఖీలు చేపట్టారు. ఫుడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలకు పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కల్తీ లేని, నాణ్యమైన ఆహార పదా ర్థాలు ప్రజలకు అందించేందుకు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పేరుతో కొంతమంది వ్యాపారులను భయపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అటువంటి వారికి వ్యాపారులు భయపడొద్దని, వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం



కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

● ఎమ్మెల్యే జోగారావు
● నర్సిపురంలో 630 కొత్త పింఛన్ల అందజేత

పార్వతీపురం టౌన్: జవసత్వాలు కోల్పోయి ప్రభుత్వంపై ఆధారపడే ప్రతీ ఒక్క అవ్వాతాతకు, అక్కాచెల్లెమ్మకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆర్థిక భరోసాను కల్పించాలనే ఉద్దేశంతో వయోవృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా పార్వతీపురం మండల పరిధిలో 630 మందికి కొత్తగా పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భర్తలు కోల్పోయిన అక్క చెల్లెమ్మలకు కుటుంబ భారం తగ్గించేందుకు పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఆదుకుంటున్న ప్రభుత్వాన్ని మరలా ఆశీర్వదించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి మనమంతా అండగా ఉండి మద్దతు తెలపాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోబారాణి, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథరావు, బంకురు రవికుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బీమవరపు కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ వెంపల గుర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, మండల పార్టీ సీనియర్ నాయకులు మువ్వల సత్యంనాయుడు, యాళ్ల ప్రతాప్, బంకపల్లి రామకృష్ణ, సవరపు రాజారావు, పీఏసీఎస్ చైర్మన్ కాపారపు సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు అండగా ప్రభుత్వం

బలిజిపేట: అర్హులకు అండగా రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండల స్థాయిలో నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు శనివారం పెంపెంకిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ ఎస్.పాపారావు, ఎంపీపీ నాగమణి, ఎంపీటీసీ జి.సునీత, జడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, మండల పార్టీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, పలగర సహకార సంఘం అధ్యక్షుడు జి.పకీరునాయుడు, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నియోజకవర్గ స్థాయి పోటీలను ప్రారంభించిన ఎంఈఓ సామల

బలిజిపేట: క్రీడలతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా ఉండడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంఈఓ సామల సింహాచలం అన్నారు. బలిజిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ స్థాయిలో పోటీలను నిర్వహించాలన్నారు. బలిజిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాలకు చెందిన అండర్ 14, 17 విభాగాలకు చెందిన బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బలిజిపేటకు చెందిన 18 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం జయప్రసాద్, ఎంఈఓ 2 కె.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు టి.పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హెచ్‌సీ



నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న హెచ్‌సీ కృష్ణమూర్తి

పార్వతీపురం టౌన్: నిరుపేద మృతదేహానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు పట్టణ పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి. వివరాల్లోకి వెళ్తే.. కొమరాడ మండలం కొట్టు గ్రామానికి చెందిన టి.నారాయణ(40) రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో హోటల్లో కూలీగా పని చేస్తున్నాడు. రాజమండ్రిలో భార్య పుష్ప, కొడుకు సాయితో నివాసం ఉంటున్నాడు. కొట్టు గ్రామంలో తన తమ్ముడు చనిపోయాడని గ్రామస్తులు ఫోన్ చేసి తెలియజేయగా వారం క్రితం గ్రామానికి వచ్చారు. తమ్ముడి కర్మకాండలు అనంతరం నారాయణకు అనారోగ్యం చేయడంతో భార్య, కొడుకు పార్వతీపురం ఆస్పత్రిలో ఐదు రోజుల క్రితం చేరారు. శనివారం ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కృష్ణమూర్తి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

అభినవ అంబేడ్కర్ బొజ్జా తారకం

● ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



బొజ్జా తారకం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి రాజన్నదొర, తదితరులు

సాలూరు: ధర్మం పక్షాన నిలుస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేసిన సీనియర్ న్యాయవాది స్వర్గీయ బొజ్జా తారకం అభినవ అంబేడ్కర్ అని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కొనియాడారు. బొజ్జా తారకం జయంతి సందర్భంగా శనివారం మంత్రి స్వగృహం వద్ద తారకం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అందించిన హక్కులను పేదలు, బడుగు, బలహీనవర్గాలకు అందిస్తూ వారికి న్యాయం చేసేందుకు బొజ్జా తారకం చేసిన కృషిని, మేలును ఎవరూ మరువలేరన్నారు. రాజకీయ తొలి రోజుల్లో తనకు తగిలిన ఎదురుదెబ్బలకు ఓ సందర్భంలో చనిపోవాలకునే సందర్భంలో బొజ్జా తారకం అండగా నిలిచారని చెప్పారు. ఆ రోజుల్లో లక్షల రుపాయల ఫీజులు తీసుకునే న్యాయవాదులుండగా.. కనీస ఫీజులు చెల్లించుకోని పేదలకు తారకం అండగా నిలిచారన్నారు. సుప్రీంకోర్టు న్యాయవాదైనా నిరాడంబరంగా జీవించారని కొనియాడారు. అనంతరం పలువురు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, బొజ్జా తారకం అభిమానులు రేగు మహేశ్వరరావు, గొంప ప్రకాశరావు, దండి శ్రీనివాసరావు, తదితరులున్నారు.

జూట్‌మిల్లు తెరిపించాలి..



మంత్రి పీడిక రాజన్నదొరకు వినతిపత్రం అందిస్తున్న జీగిరాం జూట్ మిల్లు కార్మిక జేఏసీ నాయకులు

సాలూరు:

మండలంలోని జీగిరాం జూట్ మిల్లును తెరిపించడానికి చొరవ తీసుకోవాలని ఉప ముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొరను జూట్ మిల్లు కార్మిక జేఏసీ నాయకులు కోరారు. మంత్రిని ఆయన స్వగృహంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ, మిల్లు తెరిచే విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. మంత్రి రాజన్నదొర స్పందిస్తూ, కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్వై నాయుడు, శ్రీను, సింహాచలం, నారాయణ, తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలెన్నో..

● మంత్రి పీడిక రాజన్నదొర

పాచిపెంట: బాల్య వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నీడ్ సంస్థ ప్రతినిధి పాచిపెంట వేణుగోపాలరావు, ఎంపీపీ బి.ప్రమీల, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన్ని సింహాచలం, ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, జిల్లా కార్యదర్శి డోల బాబ్జీ, కార్యవర్గ సభ్యులు కలువలపల్లి పెద్దిబాబు, పార్టీ నాయకులు కోరిపల్లి రవీంద్ర, మీసాల నారాయణ, శనాపతి నారాయణరావు, సలాది అప్పలనాయుడు, టి. గౌరీశ్వరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరు టికెట్ జనసేనకు కేటాయించాలి..

సాలూరు: జనసేన, టీడీపీ పొత్తు నేపథ్యంలో సాలూరు ఎమ్మెల్యే టికెట్‌ను జనసేన పార్టీకి కేటాయించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగు మహేశ్వరరావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సాలూరులో జనసేన బలంగా ఉందన్నారు. టీడీపీ అంతర్గత కుమ్ములాటలతో గెలిచే పరిస్థితి లేదని, ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

సిద్ధమైన గణనాథులు..



కుమ్మరివీధిలో సిద్ధమైన వినాయక విగ్రహాలు

సాలూరు: వినాయక చవితికి వాడవాడలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే వినాయక విగ్రహాలు వివిధ రకాల ఆకృతుల్లో సిద్ధమయ్యాయి. పట్టణంలోని చిన, పెద కుమ్మరి వీధుల్లో తయారీదారులు వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఇక్కడ తయారు చేసిన విగ్రహాలను నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తుంటారు. ఒడిశా వాసులు కూడా ఇక్కడకు వచ్చి విగ్రహాలు కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది కొనుగోళ్లు బాగానే జరిగాయని తయారీదారులు చెబుతున్నారు.



వినాయక విగ్రహాలకు రంగులు వేస్తున్న తయారీదారు

ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

బలిజిపేట: ఓజోన్ పొర పరిరక్షణకు అందరం పాటు పడాలని ఎంఈఓ సామల సింహాచలం అన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా పెదపెంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓజోన్‌ను పరిరక్షించి ప్రకృతిని కాపాడాలన్నారు. కాలుష్యాన్ని నియంత్రించాలని, రసాయన ఎరువులు, పురుగుల మందు వాడకాలను తగ్గించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మొక్కలను పెంచాలని, చెత్తచెదారాలు లేకుండా చూసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఈర్ల సంజీవనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఓజోన్ డే

సాలూరు: మండలంలోని మామిడిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఓజోన్ డేను శనివారం ఘనంగా ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఓజోన్ పొర వల్ల మానవాళికి కలిగే విశిష్టతను వివరించగా.. విద్యార్థులు ఓజోన్ అక్షర రూపంలో కూర్చుని అలరించారు.

టీడీపీ మాయమాటలు నమ్మవద్దు..



పాచిపెంట: మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

● మంత్రి పీడిక రాజన్నదొర

పాచిపెంట: టీడీపీ నాయకుల మోసపూరిత మాయమాటలు నమ్మవద్దని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడ్నాన ప్రమీల అధ్యక్షతన కొత్త లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమన్నారు. గత టీడీపీ పాలనలో పింఛన్లు, రేషన్‌కార్డులు, తదితర సంక్షేమ పథకాలు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హత ఉంటే చాలు ఇళ్ల వద్దే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నాయకులు మరోసారి మోసపూరిత హామీలతో వస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, జెడ్పీ వైస్‌చైర్మన్ కొరజన్ని సింహాచలం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు పాచిపెంట వీరంనాయుడు, డోల బాబ్జి, పార్టీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, కొరిపల్లి రవీంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు కలువలపల్లి పెద్దిబాబు, శనాపతి నారాయణరావు, చింత సీతయ్య, టి.గౌరీశ్వరరావు, సలాది అప్పలనాయుడు, ఇజ్జాడ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు...

సాలూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. పట్టణంలోని శివాలయం రోడ్డు సీతారామ ధర్మశాల వద్ద కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజవర్గంలో నూతనంగా సుమారు 1,550 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సమస్యలు గుర్తించి పరిష్కరించామని చెప్పారు. నియోజకవర్గానికి సుమారు రూ. 5.50 కోట్ల రూపాయల గడప గడపకు.. నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ సూరినాయుడు, ఎంపీడీఓ రమాదేవి, ప్రజాప్రతినిధులు, నాయకులు రెడ్డి పద్మావతి, దండి అనంతకుమారి, జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు, గొర్లె జగన్‌మోహన్‌రావు, కళ్లేపల్లి త్రినాథరావు, సువ్వాడ రామకృష్ణ, భరత్‌శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



టీకా కార్డులను పరిశీలిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

పార్వతీపురం టౌన్: పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా టీకా నిర్వహణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండలంలోని కోటవానివలస, బంటువానివలస పరిసర ప్రాంతాల్లో కార్మికుల స్థావరాలను వైద్య సిబ్బందితో శనివారం సందర్శించి అక్కడ పిల్లలు, గర్భిణులకు టీకా నిర్వహణ ఏ మేరకు జరుగుతుందని పరిశీలించారు. అక్కడ పిల్లందరికీ టీకా కార్డులను నిశితంగా పరిశీలించి సకాలంలో టీకాలు పొందుతున్నారా, లేదా అని తేదీలను గమనించారు. వీరికి వేయబడిన టీకాల ఆన్‌లైన్ నమోదును పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరికీ పూర్తి స్థాయిలో టీకాలు వేయడమే మిషన్ ఇంద్రధనస్సు ఉద్దేశమన్నారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలైన వలస కార్మికులు, తాత్కాలిక జీవనం కొనసాగించే ప్రాంతాల్లో పిల్లలు పూర్తి స్థాయిలో టీకాలు పొందలేకపోయే అవకాశం ఉంటుందని, ఇలాంటి వారిని గుర్తించి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. తద్వారా టీకా నిరోధక రోగాలు బారిన పడకుండా పిల్లలను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమ్మ, జయగౌడ్, వైద్య సిబ్బంది, శాంతి, సంధ్య, శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' సర్వేను పరిశీలించిన డీఐఓ



ఇళ్ల వద్ద జరుగుతున్న వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

సీతానగరం: జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి జరుగుతున్న ఇంటింటా సర్వేను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు పరిశీలించారు. బూర్జ గ్రామంలో వైద్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు చేపట్టిన ఈ సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. సర్వే తీరును చూసి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పెదంకలాం పీహెచ్‌సీ డాక్టర్ ఎం.రాధాకాంత్, బూర్జ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి, వైద్య సిబ్బంది గోపి, నర్సమ్మ, గాయత్రి, ఆశా వర్కర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పక్కాగా ఇంటింటా సర్వే



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రసాద్

సీతానగరం: ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యభద్రత కల్పించడానికి వైద్య సిబ్బంది, వలంటీర్లు నిర్వహించనున్న ఇంటింట సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండలంలోని నిడగల్లులో సర్పంచ్ ఆర్.ఆరుద్రమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష పథకం అమలుపై వైస్ ఎంపీపీ టి.సూర్యనారాయణ, సచివాలయ కన్వీనరు జి.శ్రీనివాసరావు, గ్రామ పెద్దలతో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఇళ్ల వద్దనే వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న జగనన్న సురక్ష సదస్సుల్లో ప్రజలు పాల్గొవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి పి.తిరుపతిరావు, ఏఎల్ఓ సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.